**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16.07.2018.**

## <u>బ్యాగ్‌లో చైను దొంగతనం కేసులో నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.576/2017 సెక్షన్ 380 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, కంసాలీ పేటకు చెందిన బురుజుకాటి శివకుమార్ అలియాస్ శివ(27)కు ఈ రోజు అనగా ది.16.07.2018న 2వ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, సత్యన్నారాయణపురానికి చెందిన వంగర మహాలక్ష్మీ తన కోడలు రమ్యతో కలసి ది.10.08.2017వ తేది రాత్రి 7.30 గంటల సమయంలో తన ఇంటి వద్దనుండి హ్యాండ్ బ్యాగ్ తగిలించుకుని ఆటోలో ఆర్.టి.సి బస్టాండ్ వద్ద ఆటో దిగి బస్టాండ్‌లో కనిగిరి వెళ్ళు బస్సును ఎక్కి టిక్కటు కొనుటకు బ్యాగ్‌ను చూడగా, అప్పటికే బ్యాగ్ జిప్పుతెరవబడి బ్యాగ్‌లో ఉన్నటువంటి బంగారపు నక్లెస్‌ను పై నిందితుడు దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ రమణ గారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ ఎస్.ఐ శ్రీ యమ్.కిషోర్ బాబు గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, కంసాలీ పేటకు చెందిన బురుజుకాటి శివకుమార్ అలియాస్ శివ(27)పై కేసు నిరూపించ బడటంతో, 2వ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోరు జడ్జి శ్రీమతి జి,రాజేశ్వరి గారు, ఈ రోజు అనగా ది.16.07.2018న నిందితునకు ఆరు నెలలె జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి జి.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, నలుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---